# సీఎం కేసీఆర్ పథకాలే గెలిపిస్తాయి

అబిడ్స్, నవంబర్ 13 : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ విజయానికి దోహద పడ్తాయని రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్ అన్నారు. గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు ఓటు వేసి గెలిపించాలని సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వహీద్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తులు వేసినా ప్రజలు బీఆర్ఎస్‌కి అండగా నిలుస్తున్నారని తెలిపారు. గోషామహల్ నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు సంసిద్ధులై ఉన్నారన్నారు. నియోజకవర్గంలో తొమ్మిదేండ్లుగా అభివృద్ధి జరుగలేదని, అనేక బస్తీల్లో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధికి పాటుపడే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తమ ఆదరణను కనబరుస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి పాటు పడ్తారన్నారు. ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో నిధులు విడుదల అయ్యేలా చేసి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ ఫహీం, ఎండీ ముస్తఫా మొహియుద్దీన్ పాల్గొన్నారు.



పటేల్‌నగర్ ప్రాంతంలో గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్

## సన్మానం..



టీఎస్‌టీఎస్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి జగన్‌మోహన్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

అబిడ్స్, నవంబర్ 13 : టీఎస్‌టీఎస్ చైర్మన్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ జగన్‌మోహన్‌రావును గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. హాకా భవన్‌లోని ఆయన కార్యాలయానికి బీఆర్ఎస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్, అనిల్, సురేశ్, ముఖేశ్ ముదిరాజ్, దశరథ్, లక్ష్మణ్, సాయిబాబా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ..గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి పార్టీ విజయానికి పాటు పడాలని కోరారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించి బీఆర్ఎస్ ఘన విజయం సాధించేలా చూడాలన్నారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉండి పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ గెలుపునకుపాటు పడాలని కోరారు.

## నామినేషన్ల పరిశీలన

- 15 నామినేషన్ పత్రాల తిరస్కరణ
- సక్రమంగా 24 నామినేషన్ పత్రాలు

అబిడ్స్, నవంబర్ 13 : గోషామహల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు దాఖలైన నామినేషన్ పత్రాలను అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ పరిశీలించారు. మొత్తం 39 మంది అభ్యర్థులు 54 నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి విక్టర్ తెలిపారు. కాగా సోమవారం నాడు నిర్వహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో 15 నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. 24 పత్రాలు సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. 15వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు తేదీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నుంచి మొగిలి సునీత, బీజేపీ అభ్యర్థిగా టి.రాజాసింగ్, బీఆర్ఎస్ నుంచి నందకిశోర్ వ్యాస్, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) నుంచి బి.వి.రమేశ్ బాబు, ప్రజా ఏక్తా పార్టీ నుంచి బి.శ్రీనివాస్, ఆల్ ఇండియా మజ్లిస్ – ఏ – ఇంక్విలాబ్ ఏ మిల్లత్ నుంచి మహ్మద్ అబ్దుల్ అజీం, జనతా కాంగ్రెస్ నుంచి ఖాజా మన్సూర్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి లింగస్వామి సింగారం, భారత చైతన్య యువజన పార్టీ నుంచి మేకల వివేక్ యాదవ్, రాష్ట్రీయ మరాఠా పార్టీ నుంచి నందుకుమార్ తంగొల్లె, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ మహ్మద్ కలీముద్దీన్, జై మహాభారత్ పార్టీ నుంచి ప్రియా సాహు, స్వతంత్ర అభ్యర్థులుగా నర్సింగ్ సింగ్, పెద్ద మ్యాతరి అనిల్, మిలింద్ రాజ్ సింగ్, ఠాకూర్ యువరాజ్‌సింగ్, చంద్రశేఖర్‌రావు గాజుల, శ్రవణ్‌కుమార్ బుర్ర, అశోక్ కుమార్ మంబ, రిజ్వాన్ మొహ్మద్ బకార్మన్, మొహమ్మద్ ఉస్మాన్, ప్రదీప్ రాజ్ కొల్ల, ముత్యాల సంగీత లక్ష్మి, జి. జై రాజ్ గోధ ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత బరిలో నిలిచే తుది జాబితాను ప్రకటించడంతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి విక్టర్ తెలిపారు.

## బాధితులకు అండగా ఉంటాం..



బజార్‌ఘాట్‌లో సోమవారం జరిగిన అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ సందర్శించారు. ఘటనపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం బాధితులకు అండగా నిలబడుతుందని తెలిపారు. అగ్నిప్రమాద ఘటనలో తొమ్మిది మంది మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం జేశారు. - మెహిదీపట్నం, నవంబర్ 13

# బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం



ఓటరును కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్

సుల్తాన్‌బజార్,నవంబర్ 13 : 2023 అసెంబ్లీ ఎన్నికలలో నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఏ రా ష్ట్రంలో లేని విధంగా సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.ముందు చూపుతో ఆలోచించి పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడే ఏకైక సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అందరూ అభివృద్ధి సాధించాలనే దిశగానే ప్రతి సంక్షేమ పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు.ఈ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు సైతం అమలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారంటే అతిశయోక్తి కాదన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను తీసుకువచ్చిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించి హ్యాట్రిక్ సాధించడంతో పాటు నాంపల్లి నియోజక వర్గంలో ఈ సారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమ న్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సి.సంజయ్, అహ్మద్ అలీ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నను ప్రోత్సహించడమే లక్ష్యం

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 13 : దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ అధికారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకు మనం మరింత బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఏఐ) చైర్మన్ , సీనియర్ శాస్త్రవేత్త డా.బి. శరత్ బాబు తెలిపారు. 15 నుంచి మూడు రోజుల పాటు రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో గల ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో , ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ, అనుబంధాల సాగు,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విత్తన ప్రక్రియ చేపట్టడం వంటి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వివిధ పంటలలో అనేక రకాలైన కీటకాలు , తెగుళ్లు పంటలను ఆశించి కలిగే నష్టాలను వాటి నియంత్రణ కోసం సమగ్ర యాజమాన్యం,తగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రోత్సహించడానికి 1972లో సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ సదస్సుకు దాదాపు 500 మందితో కూడిన ప్రముఖ జాతీయ , అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, భారత వ్యవసాయ పరిశోధన మండలి , మొక్కల సంరక్షణ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, వివిధ వ్యవసాయ ఉద్యాన వన యూనివర్సిటీలు, ప్రతినిధులు .పాల్గొంటారన్నారు. అంతకు ముందు స్వర్ణోత్సవ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. శ్రీలత, డా. చలపతిగిరి, హన్మాన్ జెల్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.




పోస్టర్‌ను విడుదల చేస్తున్న శాస్త్రవేత్త డా.బి.శరత్ బాబు

## 16న సిటీ మెగా జాబ్ ఫెయిర్

అబిడ్స్, నవంబర్ 13 : డెక్కన్ బ్లాస్టర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16 న సిటీ మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మన్సూర్‌ఖాన్ ఇంజనీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యూబెక్ ఓవర్ సీస్ నేతృత్వంలో మాసాబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి మొదలుకుని డిగ్రీ వరకు చదువుకున్న వారికి ఉద్యోగాలు కల్పించేందుకు గాను నిర్వహించే జాబ్ మేళాలో పలు కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ప్రతిభ కలిగిన వారికి ఆఫర్ లెటర్‌లను అందజేస్తారని జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8374315052 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## మరమ్మతుల కారణంగా..

మెహిదీపట్నం, నవంబర్ 13 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ బీఎస్ఎన్ఎల్ ఫీడర్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, మెరాజ్ కాలనీ, ఐఎఎస్ కాలనీ, ఛోటా జానకీ నగర్, భక్తావర్ గూడ, జానకీనగర్, పారామౌంట్ కాలనీ, ఎంసీ హెచ్ కాలనీ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 : 30 గంటల వరకు ,11 కేవీ అహ్మద్‌నగర్ ఓవర్‌హెడ్ ఫీడర్ అహ్మద్‌నగర్, ఫస్టలాన్సర్, భోలానగర్, ఖబరస్తాన్, బడాబజార్, పోచమ్మ బస్తీ, ఖాజానగర్, హాశం కంపౌండ్, ఫైని స్కూల్, నయా బస్తీ, మిలటరీ వాల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

బండ్లగూడ, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శిల్ప గుప్తా రాజేంద్రనగర్‌లోని పలు కేంద్రాలను రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల ఏర్పాట్లపై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు భద్రతకు సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ రేష్మి పెరుమల్, రిటర్నింగ్ అధికారి మల్లయ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్ ఉన్నారు.